






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 24 మే 2025

పేజీలు 8


- 19వార్డుల్లో రూ.12.28 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- 31 అభివృద్ధి పనులకు మంత్రి టీజీ.భరత్ శంకుస్థాపనలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో రూ. 12.28కోట్ల వ్యయంతో 31అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. ఆయా వార్డుల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు, మరుగు దొడ్లు, ఫుట్‌పాత్‌లు తదితర అభివృద్ధి పనులు, అలాగే రూ. 15లక్షలతో రాజ్‌విహార్,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ ప్రదేశాలలో ఎయిర్ క్వాలిటీ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు మంత్రి శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వైజాగ్ తరహాలో కర్నూలు నగరం ఉండేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాంట్రాక్టర్లతో చర్చించి వారి సమస్యలు కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, ప్రగతిని పరుగులు పెట్టించేందుకు అందరు కలిసి రావాలని కోరారు. శంకు స్థాపన చేసిన ప్రతిఒక్క అభివృద్ధి నాణ్యత ప్రమాణాలు, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా

మిగతా 2లో

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీఠ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి టీజీ.భరత్

## శ్రీశైలం జలాశయానికి

# స్వల్పంగా వరద నీరు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయానికి శుక్రవారం వరద నీరు స్వల్పంగా చేరుతోంది. సుంకేసుల ప్రాజెక్టు ద్వారా 15,602 క్యూసెక్కుల నీరు చేరింది. గడిచిన 24 గంటల వ్యవధి లో జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు,తెలంగాణ విద్యుత్ కేంద్రానికి 5,950 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్లో 257 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో లాస్ అయింది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి 817. 70 అడుగులకు చేరింది. అలాగే పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 39.1450 టీఎంసీల నీరు నిల్వగా ఉంది.



శ్రీశైలం జలాశయం వెనుక భాగం దృశ్యం

## కోవిడ్ వైరస్ పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

- ఇప్పటి వరకు ఎలాంటి కోవిడ్ కేసులు నమోదు కాలేదు
- పిపిఈ కిట్లు తగినంత అందుబాటులో ఉన్నట్లు వెల్లడి
- ఆక్సిజన్ పోర్టు అందుబాటులో ఉండేలా చూసుకోండి
- ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు
- కోవిడ్ వైరస్ పై హెచ్‌ఓడిలతో సమీక్ష సమావేశం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ వైరస్‌ను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన ప్రోటోకాల్‌లను శుక్రవారం వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో కోవిడ్ వైరస్‌పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్,ఎమర్జెన్సీ మెడిసిన్, మైక్రో బయాలజీ ఫ్యాకల్టీతో

మిగతా 2లో



వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

## పాఠశాలల్లో నిర్మాణాలను

# వేగవంతంగా పూర్తి చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పిఎం శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు.కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎం శ్రీ స్కూల్స్ కింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో

మిగతా 2లో



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

# నీట తొట్టెలో పడి ఇద్దరు బాలికలు మృతి





మృతి చెందిన బాలికల(ఫైల్‌ఫోటోస్)

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల ఇద్దరు బాలికలు నీట మునిగి మృత్యువాత పడాడరు. వివరాలు గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ మందకల్లు, బోయ సరస్వతిలకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు. వీరు కూలీ పనులు చేసుకొని జీవనం సాగించేవారు. వీరి రెండ కుమార్తె బోయ మాధురి(12) ఆరో తరగతి వరకు చదువుకోని చదువు మాని వేసింది. తల్లి వెంట పొలాలకు వెళ్లేది.అలాగే అదే వీది సమీపంలో బోయ రంగప్పనాయుడు, బోయ మహేశ్వరి లకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరు కూడా కూలీ పన లు చేసి జీవనం సాగించే వారు. వీరి రెండో కుమార్తె బోయ మంజూల(12) రోజు తల్లితో పాటు పొలం వెళ్లేది.అయితే శుక్రవారం ఇద్దరి పిల్లల తల్లులు సరస్వతి,

మిగతా 2లో

సూర్య www.suryaa.com శనివారం | 24 మే 2025

# చాగలమర్రిలో కరోనా కలకలం..?

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 10వ వార్డుకు చెందిన ఓ వృద్ధురాల కు కరోనా పాజిటివ్ సోకిందనే వార్త కలకలం రేగింది. వివరాల్లోకెళ్తే 16వ వార్డుకు చెందిన వృద్ధురా లు తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఉండడంతో కడప రిమ్స్ హాస్పిటల్కు వెళ్లడంతో వైద్యులు పరీక్ష చేసి క్వారెంటైన్‌లో చికిత్సలు చేస్తున్నట్టు తెలిసింది. వార్త సోషల్ మీడియా వార్తలలో రావడంతో చాగలమర్రిలో ఒకసారి భయాందోళనలో కొనసాగుతున్నారు.

# పాఠశాలల్లో నిర్మాణాలను వేగవంతం చేయండి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిపి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం శ్రీ కింద మొదటి విడత కింద 28పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయం లో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్‌కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మా పనులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.


# కోవిడ్ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

కూడిన రాపిడ్ రెస్పాన్స్ టీంలు, రెడీ చేసుకోవాలని హెచ్ఓడిలను ఆదేశించారు. పిపిఈ కిట్‌లకు సంబంధించి తగినంత స్టాక్ అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. మాస్క్, పిపిఈ కిట్స్, అయాంటీ వైరల్ డ్రగ్స్, అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండేలా సర్జికల్ అండ్ మెడికల్ స్టోర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్సిజన్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎలాంటి కోవిడ్ కేసులు నమోదు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వరరావు. అనస్థీసియా హెచ్ఓడి డా విశాల, మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డా. నాగలక్ష్మి, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ఏపీఎస్పీ పోలీసులను సస్పెండ్

**ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్**



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులను క్రమశిక్షణఉల్లంఘనలపైసస్పెండ్ చేస్తున్నట్లు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్‌శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ 1003 కె. ఓంకార్ నాయక్ కానిస్టేబుల్ 1028 బి.రాజశేఖర్ కానిస్టేబుల్ 1354 ఎస్. కె సిరాజుద్దీన్‌ల పై మరియు ఇంచార్జ్ ఆఫీసర్ పై కూడా మోమో జారీ చేస్తున్నట్లు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ తెలిపారు.

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని చాగలమరి పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 2,06,000/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ కొలికపూడి ప్రమోద్ తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాగలమర్రిలోని మల్లెవేముల రస్తాలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్రైజర్స్ హైదరాబాద్ నడుము జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్లో కొందరు యువకులు బెట్టింగ్ ఆడుతున్న సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. 4 మొబైల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఖాజీ మహమ్మద్ రఫీ, మద్దిలేటి రెడ్డి, చాకలి హరికృష్ణ, బాబా ఫక్రుద్దీన్, షేక్ షరీఫ్ అనే వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. యువత బెట్టింగ్ల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. యాప్స్ ద్వారా, వెబ్సైట్ల ద్వారా ఆడిన కూడా తమకు తెలుస్తుందన్నారు. మీడియా సమావేశంలో రూరల్ సీఐమురళీధర్ రెడ్డి, చాగలమర్రి ఎస్సై సురేష్ పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీఠ

(మొదటి పేజి తరువాయి)

చర్యలుతీసుకోవాలని అధికారులు,కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. అశోక్ నగర్‌లో రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం పడితే నీరు నిలిచే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఏపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని దీని ద్వారా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు ఎస్ఏపి క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకోవచ్చున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఓర్వకల్లు నుండి ఇండస్ట్రియల్ పార్కును రూ.2700కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఓర్వకల్లు నుండి విజయవాడకు విమాన సౌకర్యం కల్పించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును, ఇండిగో కంపెనీ ప్రతినిధిను కోరగా వారు సానుకూలంగా స్పందించి జూన్ 2 నుండి విమాన సర్వీసులను ప్రారంభిస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషించదగ్గ విషయమన్నారు. కర్నూలు-విజయవాడకు విమాన సర్వీసు ప్రతిరోజు నడిపేలా కృషి చేస్తామన్నారు. దీంతో పాటు రెండు పైలట్ ట్రైనింగ్ సెంటర్లు వచ్చాయన్నారు. ఇండియాలో పైలట్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని ఈ రంగంలో రాణించేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. కమీషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి నగరపాలక సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సైతం విజయవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుబ పరమేష్, షాజహాన్, నిలోఫర్, పుల్లమ్మ, జకీయా ఆక్సారి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, శివమ్మ, విజయకుమారి, రమణమ్మ, మాణిక్యమ్మ, మల్లికా బేగం, ఇంచార్జి యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, శ్రీనివాస్‌రెడ్డి, గిరిరాజు, గంగాధర్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ మహేష్, స్వాతి, రామ్మోహన్, కాసీం, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్టిలో పడి ఇద్దరు బాలికలు మృతి

(మొదటి పేజి తరువాయి)



మృతి చెందిన బోయ మాధురి దగ్గర రోధిస్తున్న బంధువులు



మృతి చెందిన బోయ మంజుల దగ్గర రోధిస్తున్న బంధువులు

మహేశ్వరిలు గ్రామానికి చెందిన కురువ నాగరాజు పొలంలో పత్తి విత్తనాలు విత్తేందుకు కూలీకి వెళ్లారు. ఇద్దరు బాలికలు తమ తల్లులకు చెప్పకుండా మాధురి, మంజుల ఇద్దరు కలసి నాగరాజు పొలంలో ఉన్న నీటి ట్యాంక్(తొట్టి) దగ్గరకు ఈత కు వెళ్లారు. ఆ సమయంలో నీటి తొట్టి దగ్గర ఎవ్వరు లేరు. దీంతో బాలికలు ఇద్దరు ఈత ఆడేందుకు తొట్టిలో దిగారు ప్రమాదవశాత్తు కాలు జారి నీటి లో పడి పోయారు. ఇద్దరికి ఈత రాక పోవడంతో నీటిలో పూర్తి గా మునిగి పోయారు. వారి అరుపులు కూడా పొలంలోని వారికి వినిపించలేదు. నీటిలో ఊపిరి ఆడక మృతి చెందారు. ఎంతసేపటికి తమ పిల్లలు కనిపించక పోవడంతో సరస్వతి మహేశ్వరిలు పొలంలో వెతికారు జాడ కనిపించ లేదు. కేలువేశారు అయినప్పటికి జాడ తెలియ లేదు. ఇక నీటి తొట్టి వైపు వెళ్లి చూడగా అక్కడమాధురి,మంజుల ఇద్దరు శవాలై నీటి తొట్టిలో కనిపించారు. పిల్లలను నీటితొట్టి నుంచి బయటకు తీశారు. అయితే అప్పటికికే ఇద్దరు మృతి చెందా రు. అయిన్పటికీ వారిని గోనెగండ్ల గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. తల్లులతో పాటు ఒకే పొలం పనులకు వెళ్లి నీటి మునిగి ఇద్దరు బాలికలు మృతి చెందడం ఇద్దరు ఒకే సామాజికవర్గం ఒకే వీదికి చెందిన వారు కావడంతో తల్లిదండ్రులు, బంధ వులు, స్నేహితులు రోధనలతో ఆ ప్రాంతం శోక సంద్రంగా మారింది. ఈ సంఘటనతో గోనెగండ్లలో విషాదం అలుముకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# అక్రమంగా పాస్‌బుక్‌లు ఇచ్చిన వీఆర్వోపై చర్యలు తీసుకోండి

- పట్టాదారు పాస్‌బుక్‌లు మార్పిడికి ముడుపులే కారణమంటున్న బాధితులు
- న్యాయం కోరుతూ సబ్ కలెక్టర్ ను కలిసిన శివన్న దంపతులు



మాట్లాడుతున్న తెలుగు శివన్న దంపతులు

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** తమ ప్రమేయం లేకుండా పాస్‌బుక్‌లు మార్పిడికి పాల్పడిన వీఆర్వో బీటీ సురేష్ పై తగు చర్యలు తీసుకోవాలని పెద్దకడబూరు మండలం రాగిమాన్ దొడ్డి గ్రామానికి చెందిన శివన్న దంపతులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను కలిసి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మేం నలుగురు (లక్ష్మన్న, వెంకటేష్, హనుమంతు, శివన్న)అన్నదమ్ములం. తామందరం జీవనం కోసం మహారాష్ట్రలోని పూణే నగరంలో నివాసం ఉంటున్నాం. తండ్రి వారసత్వంగా వచ్చిన ఆస్తుల కింద పూణే నగరంలో రెండుదుకాణాలు,ఇళ్లను లక్ష్మన్న, వెంకటేష్‌లు పంచుకోగా.. తమ స్వగ్రామంలో తనకు, తన మూడవ అన్న హనుమంతుకు 5 ఎకరాలను చెరో సగం పంచుకున్నామని తెలిపారు. 2015 సంవత్సరంలో హనుమంతు చనిపోయాడన్నారు. అయితే 2021 సంవత్సరంలో మా అన్నలైన లక్ష్మన్న, వెంకటేష్ లు వీఆర్వో బీటీ సురేష్ తో చేతులు కలిపి 456/డీ2, 477/సీ, 456/సీ3, 476/ఏ1 అనే సర్వే నెంబర్ విస్తీర్ణం 5 ఎకరాల ఒక సెంటు భూమిని అన్యాయంగా మా నలుగురు పేరిట పట్టాదారుపాస్‌బుక్‌లుచేయడం దారుణమంటూ భోరుమన్నారు. దీనికంతటికీ ముడుపులే ప్రధాన కారణమని ఆరోపించారు. తమకు తెలీకుండాకనీసంఫ్యామిలీ సర్టిఫికెట్ కూడా లేకుండా తమకు చెందాల్సిన భూమిని మా సోదరులకు ఎలా పాస్‌బుక్‌లు చేస్తారని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎమ్మార్వో, ఆర్డీవోలకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి ప్రయోజనంలేకపోయిందని వాపోయారు.ఇప్పటికైనా తమకు దక్కాల్సిన చెరో రెండున్నర ఎకరాల భూమిని తమ పేరిట పాస్‌బుక్ చేయించి తమకు న్యాయం చేయాలని శివన్న దంపతులు సబ్ కలెక్టర్ ను కోరారు.

# సైన్స్ పరీక్షకు 50మంది గైర్హాజరు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో నిర్వహిస్తున్న పదవతరగతి సప్లమెంటరీ సైన్స్ పరీక్షకు50మంది విద్యార్థులు గైహాజరయారు.మండలంలో రెండు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తుండగా జడ్పీహెచ్ పరీక్ష కేంద్రంలో155మంది విద్యార్థులకు అనుమతిఉండగా131మంది హాజరు కాగా24మంది గై హాజరైయారు.మరో సెంటర్ ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 188 మందికి గాను 92మంది విద్యార్థులు హాజరు కాగా26మంది గైహాజరైయారని మండలం మొత్తంలో273మంది విద్యార్థులకు గాను223మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 50మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని పరీక్ష నిర్వాహకులు తెలిపారు.

# కేంద్రం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను నిరసించాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా తీసుకొని వచ్చిన నల్ల చట్టాలను నిరసించాలని నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటీవ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు ఎస్ఎండీ అబులైస్, ఎస్ అబ్దుల్ సమద్, కోకన్వీనర్ మస్తాన్, ఎస్‌డీపీఐ ఏజాజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం 2025 కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ మజ్లీసుల్ ఉలేమా



మాట్లాడుతున్న ముస్లిం జేఏసీ నాయకులు

వల్ ఐమ్మ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 2.30 గంటల వరకు మానవహారంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మానవహారాన్ని శాంతియుతంగా నిశ్శబ్దంగా మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఒకరి చేయి ఒకరు పట్టుకొని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాలలోని అన్ని మసీదుల ఇమాములు, ఉలేమాలు, మసీదు పెద్దలు, రాజకీయ నాయకులు, మేథావులు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాలలో మానవహారం నిర్వహించి మన హక్కులను సాధించుకుందామని ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎంఐఎం అయూబ్, మౌలానా ఇద్రీస్, జుబైర్‌బాష, హనీఫ్, అబ్దుల్ ఖుద్దూస్, తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా కొత్త కమిటీ సభ్యులకు సన్మానం


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు అన్నాల శేషిరెడ్డి, నూతన మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమీన్ రసూల్, టౌన్ క్లస్టర్‌గా ఖలీలుల్లా ఖాన్‌లను ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే చెంచు సంఘం నాయకురాలు హుసేనమ్మ, చెంచు మహిళలు నూతన కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాము, సంజీవయ్య, శ్రీను, జనార్ధన్, గోపాల్, మల్లీ, రవీ, తేదేపా మైనార్టీ నాయకులు డాక్టర్ జాకీర్ హుసేన్, సన్‌డ్రా శంకర్‌రెడ్డి, తేదేపా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి : ఎంపిడిఓ


మహిళలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఎంపిడిఓ జీఎన్ఎస్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరులోని బిసి కార్పొరేషన్ వారిచే నిర్వహించబడుతున్న ఉచిత కుట్టు మిషన్ సెంటర్‌ను ఎంపిడిఓ తనిఖీ చేశారు. అక్కడ భవనం యొక్క పరిస్థితి, కుట్టు మిషన్లు పరిశీలించారు. అలాగే అక్కడి సిబ్బంది మరియు టైలరింగ్ శిక్షణ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం సెంటర్ యొక్క పరిసరాలు, ఇతర సదుపాయాలు పరిశీలించారు.

## వన్‌స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు అందజేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వన్‌స్టాప్ సెంటర్ ద్వారా హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందించడంలో మెరుగైన సేవలు అందజేయాలని వన్‌స్టాప్ సెంటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి సమీకృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఐసిడిఎస్ పిడి తేజేశ్వరి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, ఐటిడిఏ పిఓ వెంకట శివప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన్‌స్టాప్ సెంటర్ ద్వారా అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌ను 2024వ సంవత్సరం ఆగస్టు 1వ తేదీన జిల్లాలో ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 32కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల వివరాలను పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అదే విధంగా వన్‌స్టాప్ సెంటర్‌లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సిలింగ్ పొందిన అనంతరం సంబంధిత స్వస్థలాల్లో వారు ఏ పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని ఎప్పటికప్పుడు విచారిస్తూ ఉండాలని వన్‌స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు చిరునామా, సిసిఏ నెంబర్లు కూడా


మహిళా సాధికారత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పిల్లల్లో విద్యార్థి దశ నుంచే ఫోక్సో కేసులపై అవగాహన కల్పించడం ద్వారా కొంత మేరకు కేసులు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్ళిల్ల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయ ంలో వధువు, వరుడి పపుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్‌స్టాప్ సెంటర్‌లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కొరకు మే 30లోగా దరఖాస్తు చేసుకోండి

– మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి పవన్‌కుమార్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వ్యవసాయాధికారి కార్యాలయం నందు రైతు సేవా కేంద్రం సిబ్బందికి మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ అన్నదాత శుఖీభవ కొరకు ఈనెల 31తేదీలోగా రైతు సేవా కేంద్రం నందు రైతులు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది లాగిన్‌లో ఉన్న ఖాతాలను పరిశీలించిన తరువాత అన్నదాత శుఖీభవ అర్హులని తెలిపారు. అలాగే భూసారా పరీక్షలు తప్పని సరిగా చేయించుకొని నేలలోని పోషకాలు, పోషక లోపం, ఇతర సమస్యలు తెలుసుకోవచ్చునని, భూసార పరీక్షలతో నేల భౌతిక, రసాయనిక లక్షణాలు తెలుసుకొనే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా, జనుము, పిల్లిపెసర కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకొని 50 శాతం సబ్సిడీతో విత్తనాలను ఎకరానికి 10 నుంచి 20 కేజీలు చల్లుకోవాలని ఆయన తెలిపారు. పంట పొలాలను కౌలుకు తీసుకున్న రైతులు వెంటనే కౌలు గుర్తింపు కార్డు కొరకు సంబంధిత వీఆర్వో వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్‌కుమార్, రామకృష్ణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను జైల్‌కు పంపడం ఖాయం

– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర


తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని జైలుకు పంపడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర శుక్రవారం అన్నారు. జగన్ దుర్మార్గపు పరిపాలనను ప్రజలు ఛీ కొట్టినారన్నారు. పదవిని కోల్పోయినా జగన్ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నెలకోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు మీడియా ముందుకు వస్తున్నారన్నారు. మీడియాలో అసత్యాలు చెప్పడం అలవాటైపోయిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లపై నోరు పారేసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. 2019- 2024 నీ ప్రభుత్వ పరిపాలన సమయంలో ధన దాహంతో అనేక రకాల దోపిడీలకు పాల్పడ్డారన్నారు. ఈ రోజు సాక్ష్యాలతో సహా దొరికిపోయిన తరువాత కూడా ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేస్తూ సానుభూతి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి చేసిన దోపిడీలను సాక్ష్యాలతో సహా నిరూపించి ఖచ్చితంగా జైల్‌కు పంపడం ఖాయమని ఆయన అన్నారు.

## నిరుపేద కుటుంబ జంటకు ఆర్థిక సహాయం


వధూవరులకు తాళిబొట్టు అందిస్తున్న టీడీపీ యువనేత

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** గ్రామంలోనే నిరుపేద కుటుంబాలకు నేను అండగా తోడుగా ఉంటానని వారికి ఎల్లవేళలా వారి అభివృద్ధికి నేను కృషి చేస్తానని సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి టీడీపీ యువత నేత భావితరాలకు భరోసానిచ్చే నేతగా నారాలోకేష్ నడుస్తారని వారి అడుగు జాడల్లో నేను ఉంటానని రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అట్టేకల్ గ్రామానికి చెందిన హరిజన ప్రసాద్ దివ్య దంపతుల వివాహానికి తాళిబొట్టు, మెట్టెలు అట్టేకల్ టీడీపీ యువనేత అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామానికి చెందిన హనుమంతు, లక్ష్మీ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో తన కొడుకు వివాహానికి తనవంతుగా సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామంలో నిరుపేద కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సంజన్న, బిలేకల్ కృష్ణ, మహేష్, బోయ లక్ష్మన్న, ఆంజి, నాగన్న, ఎల్లప్ప, బంగారి, పాల్గొన్నారు.

## నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమిలో

# పిల్లలకు ప్రత్యేక కోచింగ్ శిబిరం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వేసవి సెలవుల సందర్భంగా నందిపైప్స్ బ్యాడ్మింటన్ అకాడమి పిల్లల కోసం ప్రత్యేకమైన కోచింగ్ శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పిల్లలు భాగస్వామ్యులై నైపుణ్యం కలిగిన కోచ్‌ల ద్వారా శిక్షణ పొందవచ్చునని అన్నారు. ఈ కోచింగ్ శిబిరంలో పిల్లలకు ఆటలో నైపుణ్యం పెంపొందించడమే కాకుండా ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, క్రమ శిక్షణ వంటి విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆటలో శిక్షణతో పాటు పలు రకాల శారీరక అభ్యాసాలు, మానసిక స్థైర్యాన్ని పెంపొందించే భాగంలో ఉంటాయని అన్నారు.



## కర్నూలు డిస్టిక్ లెవెల్ బ్లూ కప్స్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్



పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ మెన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బ్లూకప్స్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు దాదాపుగా 60మంది చిన్నారులు పాల్గొన్నారు. ఈ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో చిన్నారులు చక్కటి ప్రతిభను కనబరిచారు. కర్నూలు డిస్టిక్ వైస్ సెక్ర టరీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జాయిం ట్ సెక్రటరీ నారాయణ, లక్ష ఫుట్‌బాల్ కోచ్ బ్రహ్మకుమార్‌లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

## – ఎమ్మెల్యే గిత్త జయసూర్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



వినతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటకప్పుడు పరిష్కరించాలని, వారి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో జల జీవన్ మిషన్ కింద మంజూరైన మంచినీటి ట్యాంక్‌కు భూమి పూజ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మూడవ ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అద్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు బాధ్యతా యుతంగా పని చేయాలని అన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేధిక ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ వచ్చిన వినతిపత్రాలను పరిశీలించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. మండలంలోని రైతులకు ఎత్తిపోతల పథకాల ద్వారా తాగునీటిని అందిస్తామని అన్నారు. వాటి మరమ్మత్తు పనులను కూడా చేయించి ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యమని అన్నారు. ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా వరదరాజు స్వామి ప్రాజెక్టుకు అనుసంధానం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలో ఎప్పుడూ లేని విధంగా ఏడాది పాలనలోనే దాదాపు రూ.2.80 కోట్ల నిధులతో సీసీ రహదారులు నిర్మించినట్లు తెలిపారు. వెనుకబడిన కొత్తపల్లి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. మండలంలో ఉన్న అంగన్‌వాడీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, అలాంటి అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని లింగాపురం గ్రామంలో ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఉపాధి కూలీకి పనులు కల్పించాలని అన్నారు. అనంతరం వినతులను స్వీకరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అరుణ, పెద్దన్న, ఎంపీడీవో మేరీ, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ జుబేర్, వైద్యాధికారులు జుబేర్, మహమ్మద్ బేగ్, ఏపీఎం పుల్లయ్య, ఏపీవో విమలమ్మ, పంచాయతీ రాజ్ ఏఈ మద్దిలేటి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహానందీశ్వరుడి సన్నిధిలో ప్రముఖులు



సన్నిధిలో ఐజీని ఆశీర్వదిస్తున్న వేదపండితులు




సన్నిధిలో బైరెడ్డిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. శుక్రవారం కర్నూలు ఏడవ అధనపు జిల్లా జడ్జి లక్ష్మిరాజ్యం దంపతులు, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఐజీ రాహుల్‌దేవ్ శర్మ, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి ఇందిరమ్మలు పూజలు నిర్వహించారు. క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు నాగమల్లయ్య, సుబ్బారెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీకామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. వీరి వెంట నంద్యాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ వెంకట రమణపై ప్రైవేటు కేసు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐగా పని చేసిన వి.వెంకటరమణపై ప్రైవేటు కేసు వేసినట్లు నవజ్యోతి య్యూమన్ రైట్స్ చైర్మన్ పల్ల బాలమద్దిలేటి తెలిపారు. 2016వ సంవత్సరంలో తనపై తప్పుడు ఫిర్యాదులను తీసుకొని నాపై రౌడీషీట్ ఓపెన్ చేయించిన సీఐపై ప్రైవేటు కేసు నంద్యాల కోర్టులో వేసినట్లు తెలిపారు.

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** **నంద్యాల జిల్లా శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామంలో కొందరు వడ్డీ వ్యాపారుల ఆగడాలు శృతిమించుతున్నాయని పలువురు బాధితులు మీడియాకు తెలిపారు.ప్రజల ఆర్థిక అవసరాలు, అనారోగ్య కారణాలు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీలపై వడ్డీలు,చక్ర వడ్డీలు వసూలు చేస్తూ ప్రజల రక్తం జలగల్లా పీలుస్తున్నారనీ దీంతో బాధితులు ఎవరికి చెప్పు కోవాలోఅర్థం కానీ పరిస్థితిలో ఉన్నారు. వడ్డీలు చెల్లించలేక మనస్తాపంతో ఆత్మహత్యలు చేసుకోవడ మో, లేదంటే ఆస్తులు అమ్మి వడ్డీ వ్యాపారులకు చెల్లించాలి లేకుంటే ఆస్తులను గృహాలు,దుకాణాలు, దౌర్జన్యంగా స్వాధీనపరచు కుంటామని వడ్డీ వ్యాపారులు హెచ్చరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక మరికొందరైతే ఇల్లు వదిలి పారిపోతున్నారు. గతంలో ఒక వ్యక్తి అధిక వడ్డీలు కట్టలేక మనస్థాపానికి చెంది ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూడా చోటుచేసుకుంది.**



# జలగల పట్టిపీడిస్తున్న.. వడ్డీ వ్యాపారస్తులు

- గతంలో ఓ వ్యక్తి ఆత్మహత్య..
- గ్రామం విడిచి వెళ్లిన మరికొందరు
- ముక్కుపిండి రూ.10 పైగా వడ్డీ వసూలు
- అప్పు చెల్లించిన తిరిగి బాండ్ పేపర్లు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్న వైనం
- సున్నిపెంటలో శృతిమించుతున్న వడ్డీ వ్యాపారులు
- యాధేచ్ఛగా చిట్టీల వ్యాపారం

గ్రామంలో వ్యాపారుల వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయనే దానికి అతని ఆత్మహత్య ఘటనే నిదర్శనం.ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య కారణాలతో అప్పు తీసుకుంటే ముక్కుపిండి రూ.10పైగా వడ్డీ వసూలు చేస్తు న్నార న్నారు.తీసుకున్న అప్పు చెల్లించిన కూడా బాండ్ పేపర్లు తిరిగి ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నట్లు వాపోయారు. మరికొందరు యదేచ్ఛగా చిట్టీల వ్యాపారం కొనసాగిస్తున్నారు. మరోవైపు వారంలో ఏడు రోజులు ఉంటే రోజుకొక ఫైనాన్స్ వ్యాపారి గ్రామంలో అప్పులు ఇవ్వటం ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతున్నారు.ఎటువంటి లైసెన్సులు లేకుండా గ్రామంలో విచ్చలవిడిగా వ్యాపారాలు సాగిస్తున్నారు.మరికొందరు అయితే యదేచ్ఛగా చిట్టీల వ్యాపారం కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ అనుమ తులు లేకుండా మహిళలు ఇంకొందరైతే చీటీ పాటలు ఏర్పాటు చేసి చీటీ పాడుకుని కట్టని వారిపై ఒత్తిడికి గురిచేసి పత్రాలపై సంతకాలు పెట్టించుకుని వాళ్ళిష్టానుసారంగా మహిళలను మానసికంగా హింసించి వడ్డీలు వసూలు చేసుకుంటున్నారు.ఈ చిట్టిల వ్యాపారం నిర్వహించే మరికొందరైతే ఏకంగా పేదవారిని ఆసరా చేసుకొని గ్రూపులు ఏర్పాటు చేసి డబ్బులు చెల్లించకుండా సభ్యులను మోసగిస్తున్నారు.ఈ వడ్డీ వ్యాపారుల ఆగడాలు,వేధింపుల విషయంలో మండల ఉన్నత అధికారులు కఠిన వైఖరి అవలంబించాలని బాధితులు కోరుతున్నారు.ఈ విషయంపై స్థానిక పోలీసులతోపాటు జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తామని కొందరు బాధితులు తెలిపారు.

**ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం- సీఐ :** ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామంలో ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని సున్నిపెంట గ్రామం సీఐ చంద్రబాబు హెచ్చరించారు.అలాగే ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తూ.. చిట్టీల వ్యాపారం పేరుతో ప్రజలను మోసగిస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తే ఖచ్చితంగా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.శాంతిభద్రతల సమస్యలు తలతితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తుప్పు పడుతున్న

# పాఠశాల ఫర్నిచర్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తే విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలకు కేటాయించిన ఫర్నిచర్ ఎండకుఎండి గాలివానలకు తుప్పు పట్టిపోతున్నాయి. పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సూమారుగా నాలుగైదు వందల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే వీరికి కూర్చోడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలవెచ్చించి ఫర్నిచర్ కోనుగోలు చేసింది. అయితే ఆ పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యమో ఎమో కాని పాఠశాలనందు ఉన్న మొత్తం కుర్చీలు. బెంచీలు స్కూల్ ఆరుబయట పారేయడంతో ఆఫర్నిచర్ ఎండకుఎండి వానలకు తడిచి తుప్పు పడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాని మండల విద్యా శాఖాధికారులు కాని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి అలాగే నాడు... నేడు పథకం కింద మంజూరైన లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన స్టీల్ కూడా తుప్పు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అంతేకాకుండా ఈ ఫర్నిచర్ దొంగలు పాలయ్యే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి ఫర్నిచర్ ను పాఠశాలలోనే ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు.



## కర్ణాటక అక్రమ సారాను అరికట్టండి

- ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ..
- క్షేత్రగుడి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎక్సైజ్ పోలీసులు..



మాట్లాడుతున్న ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ

**ఆలూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోకి కర్ణాటక నుండి అక్రమ మద్యం, నాటుసారా రాకుండా కట్టడి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఆలూరు ఎక్సైజ్ అధికారులకు సూచించారు. గురువారం కర్ణాటక,ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్ అయిన క్షేత్రగుడి చెక్ పోస్టును తనిఖీ చేసి ఆలూరు ఎక్సైజ్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాటుసారా లేకుండా నవోదయం 2.0 లో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.అలాగే పలు సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి,అసిస్టెంట్ కమీషనర్ హనుమంత రావు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు,అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణ,డిటీఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్, సిఐ లలితాదేవి, ఎస్సై నవీన్ కుమార్,పోలీసు సిబ్బంది విజయ్ సోమేష్,మాలవ్య లు పాల్గొన్నారు

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ



అమ్మవారి పల్లకి సేవ దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవను నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారంనాడు వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం నాడు అమ్మవారి పల్లకి సేవను నిర్వహించడం ఆనవాయితి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ నిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదికే ప్రజావేదిక

**– టీడీపీ ఇంఛార్జీ**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కార వేదికే ప్రజావేదికని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల వద్ద నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీటి సమస్య, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ సమస్యలకు సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. అలాగే వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల విషయాలపై ప్రత్యేక దృష్టిసారించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



వినతిపత్రాలను స్వీకరిస్తున్న టీడీపీ ఇంచార్జీ

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు

**– గెలుపొందిన వృషభాలకు బహుమతులు అందచేసిన దాతలు**



బహుమతులు అందచేస్తున్న దృశ్యం



బండలాగుతున్న వృషభాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో హనుమాన్ జయంతి మహోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆరుపండ్ల ఎద్ల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీల్లో 14జతల వృషభాలు పాల్గొన్నాయి. నాగర్ కర్నూల్ లింగాపురంకు చెందిన అక్షరారెడ్డి వృషభాలు 4500అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానం, కర్నూలు జిల్లా బి తాండ్రపాడుకు చెందిన అకెపోగు చిన్నరత్నం వృషభాలు 4414 అడుగుల దూరాన్ని లాగి రెండో స్థానం, కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన శశాంక్ శ్రేయ వృషభాలు 4334.8అడుగుల దూరాన్ని లాగి మూడో స్థానం, గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచిపాడుకు చెందిన అంజిరెడ్డి వృషభాలు 4326అడుగుల దూరాన్ని లాగి నాల్గవ స్థానం, నంద్యాల జిల్లా బనగానపల్లె రామతీర్థం నాగపుల్లయ్య, దోర్నిపాడు కిట్టన్నల ఉమ్మడి జత 4118.8అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానం, కర్నూలు జిల్లా పసుపులకు చెందిన జె శేఖర్, నంద్యాల జిల్లా కొణిదెల గ్రామానికి చెందిన దండు రైడర్స్‌ల ఉమ్మడి జత 3900అడుగుల దూరాన్ని లాగి ఆరవ స్థానం, కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన బిఎల్‌కె బుల్స్ 3750అడుగుల దూరాన్ని లాగి 7వ స్థానంలో నిలిచాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు వరుసగా 7నగదు బహుమతులు రూ.60వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందచేశారు. ఈ పోటీలకు వ్యాఖ్యాతగా వాడాల రామానాయుడు వ్యవహరించారు. ఈ బహుమతులను ఆయా దాతల సహకారంతో గ్రామ పెద్దలు, ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో వృషభాల యజమానులకు అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ంజనేయ స్వామి కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రతికే అవకాశం లేకున్నా.. బ్రతికించారు..

- 14ఏళ్ల బాలికకు బహుళ అవయవాల వైఫల్యం
- జ్వరం, దగ్గు, కడుపునొప్పితో ప్రారంభం



బాలికతో కలిసి వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ నవీన్ రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** గుంతకల్లు ప్రాంతానికి చెందిన 14ళ్ల బాలికకు బహుళ అవయవాలు విఫలమై తీవ్ర ప్రాణాపాయంలోకి వెళ్లిపోయింది. ఆమె బతికే అవకాశాలు కేవలం 15శాతం మాత్రమే మిగిలాయి. అయినా కూడా కర్నూలు కిమ్స్ కడల్స్‌కి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పిడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ నవీన్ రెడ్డి బృందం అత్యంత నైపుణ్యంతో వైద్యం చేసి ఆమెను కాపాడింది. ఈ వివరాలను డాక్టర్ నవీన్‌రెడ్డి మీడియాకు తెలిపారు. 8వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ముందుగా జ్వరం, దగ్గు, కడుపునొప్పి మొదలయ్యాయి. రెండోరోజే ఆమె పరిస్థితి విషమించింది. పిలిచినా పలకట్లేదు. స్థానికంగా ఒక ఆసుపత్రికి తీసుకెళ్లగా బిపి పూర్తిగా పడిపోయిందని గుర్తించి వెంటనే కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. సాధారణంగా ఆ వయసు వారికి 110/70 ఉండాల్సిన బీపి కాస్త ఆమెకు కేవలం 60/30 మాత్రమే ఉంది. గుండె పనితీరు కూడా పడిపోయింది. సాధారణంగా గుండె కనీసం 65శాతం ఉండాల్సినది కేవలం 15శాతం ఉంది. కాలేయం తీవ్రంగా విఫలమైంది. దీనితో పాటు కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయి. వీటన్నింటి వలన ఆమెకు ఊపిరి ఆడడం లేదని తెలిపారు. ఆమెకు మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సింద్రోమ్ (ఎంఓడిఎస్) అనే సమస్య వచ్చిందని గుర్తించామని దాంతో ఆమె బతికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. దీంతో వెంటనే చికిత్స ప్రారంభించామన్నారు. బిపి పెంచేందుకు మందులిచ్చి ఆమె కిడ్నీ, కాలేయం పనితీరు బాగోకపోవడంతో వెంటనే డయాలసిస్ చేయాల్సి వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తర్వాత బాలికకు కంటిన్యూవస్ కిడ్నీ రీప్లేస్‌మెంట్ థెరపీ (సికెఆర్‌టి) ప్రారంభించామన్నారు. ఇలా 72 గంటలు చేశాక పరిస్థితి కొంత మెరుగు పడిందన్నారు. ఐసియులో వారం రోజులు చికిత్సతో కోలుకున్న తర్వాత పదిరోజుల్లో శారీరకంగా, మానసికంగా కోలుకునేందుకు అవసరమైన రీహాబిలిటేషన్ చేశామని కుటుంబ సభ్యుల మద్దతుకు తోడు నర్సులు కూడా పూర్తి స్థాయిలో సంరక్షించడంతో ఆమె కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి సిద్ధమైందన్నారు. కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో నిపుణులైన వైద్య బృందం ఉండడంతో ఈ సమస్యలను అధిగమించడానికి వీలుపడిందన్నారు. ఇలాంటి కేసుల్లో తక్షణ స్పందన మరియు పిఐసియు స్పెషలిస్ట్ చాలా అవసరం అని డాక్టర్ నవీన్‌రెడ్డి ఐసియు ప్రాముఖ్యత గురించి వెల్లడించారు.

## మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే విరుపాక్షి



ఫిల్టర్ షెల్ట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి,

**హొలగుంద, మేజర్ న్యూస్ :** హొలగుంద మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం హొలగుంద లో తాగునీటి ఫిల్టర్ షెల్ట్ ను జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు తాగునీటిని కూడా అందించలేక పోతుందని అన్నారు.ఇంకా వేసవి కాలం కూడా పూర్తిగా రాలేదని ముందు చూపుతో నీటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లలో నిలువచేయలేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఆధునీకరించాలని ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందించాలని అధికారులు ను ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి సర్పంచ్ లు,నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**– జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య**



ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి నవ్య

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** యోగాంధ్రలో ప్రజలు భాగస్వాములై అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని జెసి నవ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న ప్రజలందరు పాల్గొని ఘనంగా నిర్వహించుకుంటు న్నామన్నారు. ఇప్పటికే యోగాంధ్ర క్యాంపెయిన్ ప్రారంభిం చినట్లు తెలిపారు. జూన్ 21న విశాఖపట్నంలో మెగా ఈవెంట్ జరుగుతుందని దీనికి కొనసాగింపుగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో ఈ క్యాంపెయిన్‌ను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ నెల 24,25తేదీల్లో మాస్టర్ ట్రైనర్స్‌కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వనున్నామని మండల స్థాయిలో వారం రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం యోగాసన పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాగా యోగా చేసిన వారికి జూన్ 21న బహుమ తులు బహుకరిస్తున్నట్లు తెలిపారు. యోగాను ప్రోత్సహించేందుకే నెలరోజుల పాటు క్యాంపెయిన్ జరుగుతుందని జెసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కోర్టు జడ్జి కిషోర్, డిఎస్ఓ రాజా రఘువీర్, మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు, డిఎస్‌డిఓ భూపతిరావు, డిఏఓ డాక్టర్ శ్రీనివాసులు, ఆయుష్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ కెవిఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వినియోగదారుల సంఘాల అధ్యక్షులు శివమోహన్‌రెడ్డి, ఐఓసి సేల్స్ ఆఫీసర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు డీలర్ వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటవ వతేదినుంచి ఎండిఓ ఆపరేటర్లు రద్దు చేసి ప్రతి సేవలు నిలిపి వేయడం వలన ఇక నుంచి రేషన్ కార్డుదారులు నేరుగా ఆయా రేషన్ షాపుడీలర్లు వద్దకే వెళ్ళి నిత్యావసర సరుకులను తీసుకోవాలని మండల తాహశీల్దారు గీతాప్రియదర్శిని అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని స్థానిక మండల తాహశీల్దారు కార్యాలయంలో ఎంఆర్ఐ జెర్మియా అద్వర్యంలో మండలంలోని డీలర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె డీలర్లును ఉద్దేశించి మాట్లాడాతూ జూన్ నెల1వ తేదినుండి ఉదయం 8 గంటలనుంచి 12గంటల వరకు రేషన్ షాపులను తెరచు కోవాలని అలాగునే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి8గంటల వరకు రేషన్ షాపులు తెరవాలని డీలర్లకు అమె సూచించారు. అలాగే 65సంవత్సరాలు పై బడిన వారు వికలాంగులకు రేషన్ షాపులు డీలర్లు వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సూచించారు.కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కార్డుదారులను కోరారు. ఈసమావేశంలో ఎంఆర్ఐ జెర్మియా.వివిధ గ్రామాల నుండి పలువురు డీలర్ల పాల్గొన్నారు.

## మహానాడు భోజన ఏర్పాట్లపై మంత్రి బి.సి ఆధ్వర్యంలో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** మహానాడులో మూడురోజులపాటు అతిథులకు అందించే భోజన వసతులు నేడు కడప ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్‌లో భోజన ఏర్పాట్ల పర్యవేక్షణ కన్వీనర్ బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మూడు రోజులపాటు పార్టీ కార్యకర్తలు , నాయకులు అతిథులకు అందించే భోజన వసతిపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు అమ ర్నాథ రెడ్డి,జ్యోతుల నెహ్రూ, బీద రవిచంద్ర, రామ్‌గోపాల్ రెడ్డి, దామర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు వెంకటపతికి సన్మానం

వెంకటపతిని సన్మానించిన చెన్నంపల్లి గ్రామస్తులు



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** ట్రైబల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వెంకటపతిని చెన్నంపల్లి గ్రామస్తులు గ్రామంలో ఆయనను శుక్రవారం ఘనంగా సన్మానించారు. చెన్నంపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్పంచి గౌరవ సలహాదారు వెంకటపతికి అ పదవి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా పదివిని ఇప్పించిన పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అదే విధంగా మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరామును గ్రామస్తులు సన్మానిం చడం జరిగింది. వెంకటపతికి రావడంతో రాజకీయకురు వృద్ధుడు, మాజీ డిప్యూటీ సీఎం కే యి కృష్ణమూర్తిని కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా భాష, దేవేంద్ర, అక్బర్, రామయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా కె.యి మాదన్న 31వ వర్ధంతి



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ కె.యి మాదన్న 31 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.మాజీ ఉప ముఖ్యమంత్రి కె.యి కృష్ణమూర్తి,మాజీ మంత్రి కె.యి ప్రభాకర్ ,మాజీ జడ్పిటీసీ సభ్యులు కె.యి జయన్న పాల్గొని మాజీ ఎమ్మెల్సీ కె.యి మాదన్నకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని మిట్ట కందల గ్రామంలో



సుంకల పరమేశ్వరి, జముల పరమేశ్వరీ దేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు గత నెల నూతన 12 న గ్రామంలో అమ్మవార్ల నూతన దేవాలయాలు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు మిట్ట కందల గ్రామానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, లు వేరువేరుగా పాల్గొని అమ్మవార్లకు పూజలు చేశారు గ్రామంలో భక్తులు ప్రతిష్ట జరిగి 42 రోజులు అయిన సందర్భంగా అమ్మవారికి గ్రామంలో బోనాలు భక్తిశ్రద్ధలతో తప్పేట్లతో ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. గ్రామంలో దాదాపు 950 మేకలను పొట్టేళ్లను అమ్మవారికి బలి ఇచ్చారు గ్రామంలో ప్రతి ఇంట్లో బంధువులతో కళకళలాడాయి.

# యోగా ప్రయోజనాలపై అవగాహన



యోగాలో పాల్గొన్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** యోగా చేయడం ద్వారా పనుల్లో చురుగ్గా ఉంటూ అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చునని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం మైదానం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా తీసుకునే ఆహారంగానే యోగాను కూడా దినచర్యలో భాగం చేయాలని అన్నారు. నిరంతరం యోగాతో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగాను చేర్చుకోవడం వలన ఎంతో హుషారుగా ఉంటారని అన్నారు. ఒత్తిడి అనేది అస్సలు ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా ఇన్‌స్పెక్టర్ ఈశ్వరయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపించాలి-హౌసింగ్ పిడి.చీరంజీవి



మండల అధికారుల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ పిడి. చిరంజీవి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించాలాని జిల్లా హౌసింగ్ పిడి చిరంజీవి అన్నారు. మండలంలో శుక్రవారం మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి మాట్లాడుతూ మండల అధికారులు గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేసి అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.ఇంటి పన్ను చెల్లించే ఇంటిపన్నుకు యజమానుల ఆధార్ నమోదు చేసి ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. పక్క ఇంటి నిర్మాణలపై అరా తీశారు. నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాల లబ్ధిదారుల తో మాట్లాడి నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఐవిఆర్ ఎస్ కాల్స్ ద్వారా పరస్పర సహకార సమాచారం సేకరించాలని సూచించారు.ప్రభుత్వ సర్వేలను అధికారులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరి జీవితంలో యోగ తప్పని సరిగా ఆచరించాలని మానసిక ప్రశాంతాత శారీరక దృఢత్వం పొందుకోవచ్చని మండల ప్రత్యేక అధికారి రంగనాధ్ బాబు సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, మండల ప్రత్యేక అధికారి రంగనాథ్ బాబు,మండల ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు,మండల ఎంపీడీఓ రాణెమ్మ,ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,హౌసింగ్ ఏఈ సుమంత్, పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్, మండల అధికారులు యోగ గురువులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండీయు వాహనాల ద్వారానే పంపిణీ చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయు నాయకులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు 9 రకాల నిత్యవసర సరుకులను మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్(ఎండీయు) వాహనాల ద్వారానే పంపిణీ చేయాలని సీఐటీయు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, మహమ్మద్ గౌస్‌లు తెలిపారు. శుక్రవారం సీఐటీయు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయు కార్యాలయం నుంచి సాయిబాబానగర్, టెక్కె, పద్మావతినగర్, మున్సిపల్ కార్యాలయం, బొమ్మలసత్రం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఎండీయు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్‌కు సీఐటీయు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, మహమ్మద్ గౌస్‌లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హాయంలో వాహనాలను బ్యాంక్‌ల నుంచి ప్రతి నెల ఈఎంఐ చెల్లిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల ఇంటి దగ్గరికి తీసుకు వెళ్తూ ప్రభుత్వం ఏ సరుకులు ఇచ్చిన ప్రజలకు అందించడంలో ఎండీఓ ఆపరేటర్ల సేవలు అందించారని అన్నారు. అటువంటి ఎండీయూ ఆపరేటర్లను అర్థాంతరంగాజూన్1 నుంచి తొలగిస్తున్నామని చెప్పడం చాలా దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో ఎండీయు ఆపరేటర్లు 9260 మంది ఉన్నారని వీరికి అసిస్టెంట్లుగా 9260 మంది కార్మికులు ఉన్నారని, కూటమి ప్రభుత్వం క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం వలన దాదాపు 20 వేల మంది కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. కార్మికులు రోడ్డున పడేసే కూటమి ప్రభుత్వ విధానాలను సీఐటీయు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఎండీయు వాహనాలను కొనసాగించాలని అన్నారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని మరింత కొనసాగింపుగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో ఎండీయు వాహన ఆపరేటర్లతో, అసిస్టెంట్లతో, వారి కుటుంబాలతో కలిసి ఛలో విజయవాడకైనా సిద్ధమని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు తోట మద్దులు, ఎండీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా శ్రీనివాసులుతోపాటు ఎండీయు ఆపరేటర్లు, అసిస్టెంట్ ఆపరేటర్లు, సీఐటీయు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### గుంతకందాల గ్రామంలో

# శ్రీగోపాల స్వామి గుడి ప్రతిష్ఠ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుంతకందాల గ్రామం నందు ఈనెల 26 వతేదీ నుంచి 28వ తేదీ వరకు గుడి ప్రతిష్టా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. 26వ తేదీ గణపతి పూజ, యాగశాల ప్రదేశం, గోపూజ, నవగ్రహ కలశ స్థాపనం, మండల దేవతా ఆరాధన, మంగళ హారతి, ప్రసాద వితరణ, సాయంత్రం జలాదివాసం, మత్స్యగ్రహనం, 27వ తేదీ పూజాదులు, ప్రభాత పూజాదులు, మూలమంత్ర యంత్ర జపములు, హోమంలు, గ్రామోత్సవం జరుగునని, 28వ తేదీ వినాయక, సరస్వతిదేవి, గరుడ్మంతుడు, ఆంజనేయస్వామి, గోపాలకృష్ణ స్వామి, ధ్వజస్థంబ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగునని కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6.48 గంటలకి యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ హాజరూ జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు శివన్న, వెంకటరమణ, పాపన్న, శ్రీనివాసులు, నారాయణ, సుబ్బరాయుడులు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు తెలిపారు.



# బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమావేశాలకు ఎంపీ బైరెడ్డి శబరికి ఆహ్వానం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** భారతదేశ చరిత్రలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం లభించింది. బ్రెజిల్ దేశంలో జరిగే 11వ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేం దుకు శుక్రవారం ఆహ్వానం అందిందని ఎంపీ పేర్కొన్నారు. 2024లో నంద్యాల పార్లమెంట్ నుంచి భారీ మెజార్టీతో విజ యం సాధించిన తరువాత మొదటి ఏడాదిలో ఆగస్టులో ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్‌లో భారతదేశం తరుపున ప్రాతి నిధ్యం వహించారు.అక్టోబర్ నెలలో యునై టెడ్ నేషన్స్ యు ఎన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు బ్రెజిల్ దేశంలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం భారతదేశం తరుపున లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివాన్ష్‌తో కూడిన బృందంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి భారతదేశ తరుపున ప్రాతినిధ్యం వహించ డం గర్వకారణం. అలాగే జూలై 4 నుంచి 6 వరకు జరిగే బ్రిక్స్ అగ్ర సదస్సుకు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయక త్వం వహించడం గర్వకారణంగా ఉంది. ఈ బ్రిక్స్ చర్చలలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ఎంపీ శబరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అహోబిలంలో పాఠశాల ప్రారంభం



పాఠశాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్:**ఆళ్లగడ్డ మండలంలోని దిగువ అహోబిలంలో మైసూరు దత్త పీఠాధిపతి శ్రీగణపతి సచ్చిదానంద స్వామి వారి ఆశీస్సులతో శ్రీసరస్వతీ విద్యా మం దిరం పాఠశాలను శుక్రవారం ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో అహోబిలం దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణు గోపాల్ స్వామి మాట్లాడుతూ అహోబిలం లో విద్యాపీఠం శాఖను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంస్కృతి సంప్రదాయాలకు శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాలలు పుట్టినిల్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా జడ్జీ కాశీభట్ల శివ ప్రసాద్, డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, దత్త పీఠం ప్రతినిధి కె వి సుబ్బారావు, కానాల మాధవరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# కళ్ళకు గంతలు కట్టుకొని కార్మికుల నిరసన

**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలోశుక్రవారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగర పంచాయతీ ఇంజనీరింగ్ సెక్షన్ విభాగం కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఇంజనీ రింగ్ సెక్షన్ కమిటీ పిలుపు మేరకు గత కొన్ని రోజులు నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామని కార్మికులు అరవింద్, అంజి, పఠాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజ నీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెను చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు నెలకు 24,500 వేతనాన్ని మంజూరు చేయాలని, 15 సంవత్సరాల సీనియార్టీ కలిగిన కార్మికులను ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు,బసవరాజు, అల్లి భాష, షబ్బీర్ జయన్న దూకేశ్వరరావ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



గూడూరులో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న కార్మికులు

# గోనెగండ్లకు తీరనున్న త్రాగునీటి సమస్య



పనులను పరిశీలిస్తున్న ఆర్డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :**మండల కేంద్రమైన గోనెగండ్లకు త్వరలో తాగునీటి సమస్య తీరనుందని ఆరడబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగ ర్అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో జలజీవన్ మిషన్ నిధులకిం ద జరుగుతున్న పనులను పరిశీలించారు. శివాలయం దగ్గర నిర్మించిన ట్యాంక్ నుంచి గ్రామానికి పైప్ లైన్ ఏర్పాటు చేసే పనులను వారు పరిశీలించి పనులు చేస్తు న్న వారికి జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యుఎస్ డీఈ విద్యా సాగర్, ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గోనెగండ్ల జలజీవన్ మిషన్ కింద రూ. 2.50 కోట్లు నిధులు విడుదల అయ్యాయని వాటితో పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. గ్రామంలో నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పైప్లైన్ ద్వార నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ అడ్వకేట్ చంద్రశేఖర్, మలాంగ్, సుబాన్ సిబ్బంది ఉన్నారు.

# వెనుకబడిన వర్గాల నాయకుడు కెఈ మాదన్న



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన వర్గాలకు రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి కెఈ మాదన్న అని ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. శుక్రవారం టీజీవి కళాక్షేత్రంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కెఈ మాదన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడుతూ కార్యక్ర మాలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి కెఈ మాదన్న చిత్రప టానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ బీసీల సమస్యలను పరిష్కరించడం, పేదలకు అండదం డలుగా ఉంటూ రాష్ట్రంలోనే పేరొందిన నాయకుడిగా ఎదిగారన్నారు. ఆయన వారసత్వం కెఈ కృష్ణమూర్తి, కెఈ ప్రభాకర్‌లు అందుకొని రాజకీయాల్లో రాణించారని తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి కెఈ ప్రభాకర్‌కు స్వాగతం పలుకుతూ తన తండ్రి వారసత్వంతో 9సంగలు ఏకధాటిగా మంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించినట్లు తెలి పారు. తమ హయాంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 80వేల టీచర్లకు పోస్టులు భర్తీ చేశానని, 50వేల మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు తెలిపారు. సభకు మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ మల్లి కార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు పత్తి ఓబులయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా కరీముల్లా శిష్య బృందం నృత్య ప్రదర్శనలు పి దస్తగిరి రంగ స్థల పద్యాలు, చివరిలో సంఘ ఆంజనేయులు దర్శకత్వంలో ప్రదర్శించిన బావ ఎప్పుడు వచ్చితివి హాస్య నాటిక అందరిని అలరించాయి. కళాకారులను ఎంపి బస్తిపాటి నాగరాజు, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్‌లు సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో 6మంది మరణించడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రకాశం జిల్లా రోడ్డు ప్రమాదంలో 6గురు మరణించడంపై రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా మహానంది దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా దురదుష్టవశాత్తు ప్రమాదంలో 6గురు మృతి చెందగా గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రేషన్ దుకాణాల వద్దే రేషన్ పంపిణీ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వచ్చే నెల జూన్ మాసం నుండి ప్రభుత్వం పంపిణి చేసే రేషన్ బియ్యం రేషన్ దుకాణాల వద్దే పం పిణి చేసే విధంగా ప్రభుత్వం ఆదేశించిం దని తెలిపారు. శుక్రవారం మండల తహ శీల్దార్ కార్యలయంలో రేషన్ డీలర్లతో సమావేశమైన ఇంచార్జి తహశీల్దార్ ఈ విధంగా సూచించారు. జూన్ నేలనుండి ప్రభుత్వ పౌర సరఫరా శాఖ పంపిణి చేసే పౌర సరఫరా బియ్యం ఇకనుంటి రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి తీసుకోవాలని ఆవిధంగా గ్రామాల్లో ప్రజలకు తెలియపరచాలని సూచించారు.ఎండియు వాహనాలును ప్రభుత్వం తొలగిస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తముడు

# శిలాఫలకం ధ్వంసం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటన మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఈ విష యం పై గ్రామంలోని టిడిపి నాయకుడు, కాంట్రా క్టర్ పట్టెల మోహన్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని శిలాఫలకాన్ని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియ ని వ్యక్తులు కారుతో ఢీకొట్టారా లేక ఇంకే పైనా కారణాలు ఉన్నాయా అనే విషయంపై ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించామని తెలిపారు. సంఘటన స్థలాని కి ఎస్ఐ సునీల్ కుమార్ వారి సిబ్బందితో చేరుకుని పరిసరాలను పరిశీలించారని తెలి పారు. ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఇంకా ఎవరైనా అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక చేశారా అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నా మని ఎస్ఐ తెలిపారని వారు తెలిపారు.



# మద్యం దుకాణదారులు సమయపాలన పాటించాలి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని మద్యం దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలని లేకపోతే చర్యలు తప్పవని ప్రొహి బిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హనుమం తరావు హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని పలు మద్యం షాపుల వద్ద తన సిబ్బందితో కలిసి హఠాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మద్యం దుకాణాలు నడిపే షాపు యజమానులు షాపుల వద్ద పరిశుభ్రత పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన వేలల్లో మాత్రమే తమ వ్యాపారాలు కొనసా గించాలని, ఆదాయం కోసం అర్ధరాత్రి వరకు షాపులు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. దీనిపై ప్రత్యేక బృందం గస్తీ నిర్వహిస్తుందన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ అధికారి సుధీర్‌బాబు, సిఐలు జయరాముడు, రాజేంద్ర ప్రసాద్, చంద్రహాస్, ఎస్ఐలు దుర్గా నవీన్ బాబు తదితరులు వున్నారు.

# శ్రీశైలంలో మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

-శ్రీశైలం సీఐ జీ.ప్రసాదరావు

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైలంలోని బంజారా కాలనీలో మద్యం అమ్ముతున్న ఆర్.రాంజీ నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ జీ.ప్రసాదరావు తెలిపారు.పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం బంజారా కాలనీలో తనిఖీలు చేపట్టగా..రాంజీ నాయ క్ ఇంటి వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన 30 మద్యం బాటి ళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది రఘునాధుడు,బలోజీ నాయక్,నాను నాయక్,నాగవేణి లాలస,గాంధీ వున్నారు.

# ఛలో సిద్దేశ్వరం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** మే 31న ఛలో సిద్దేశ్వరం ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని సిద్దేశ్వరం అలుగు నిర్మించి రాయలసీమను కరువు నుంచి కాపాడాలని యాగంటి బసవేశ్వర రైతు సంఘం కార్యదర్శి ఎన్.సి కొండారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 31న రాయలసీమ సాగునీటి సాధన సమితి సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రచార కార్యక్రమాలు స్టిక్కర్లు, కరపత్రికలు పంపిణీ చేశారు.



# జూన్ 1న కానిస్టేబుళ్లకు తుదిరాత పరీక్ష

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ శాఖలో కానిస్టేబుల్ (సివిల్, ఎస్‌సిటి, ఏపిఎస్‌పి) మహిళలు/పురుషులు పోస్టుల నియామకానికి తుది పరీక్ష జూన్ 1న నిర్వహిస్తున్నట్లు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది 30-12-2024నుండి పోలీస్ పోస్టులకు శారీరక కొలతల పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు 13జిల్లాల్లోని ప్రధాన కార్యాలయాల్లో నిర్వహించబడ్డాయని తుది రాత పరీక్ష జూన్ 1న ఉదయం 10గంటల మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని పరీక్ష కేంద్రాలు విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి కేంద్రాలలో జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే అటువంటి అభ్యర్థులు హె ల్ప్‌లైన్ నెంబర్ 9441450639, 9100203323ను సంప్రదించాలన్నారు.

# విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

- రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


పాల్గొన్న పోలీస్ అధికారులు


మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విధుల్లో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలుంటాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటగా కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారిగా కేసుల పెండింగ్‌కు గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని, పెండింగ్ కేసులను తగ్గించాలని, నేర నివారణే ప్రథమ కర్తవ్యంగా పోలీసులు పనిచేయాలని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండ అవగాహన కల్పించాలన్నారు. దాబాలలో మద్యం, ఓపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ టీం రంగంలోకి దిగి దాడులు చేస్తామని హెచ్చరించారు. కేసుల దర్యాప్తులపై డిఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పెట్టుబడి మోసాలు, ఓటిపి మోసాలు, పలు రకాల సైబర్ మోసాలతో ప్రతిరోజు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1కోటి వరకు ప్రజలు మోసపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్ర బాబు, హేమలత, ఏఆర్ డిఎస్పీ భాస్కర్‌రావు, జిల్లా సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లలో మెరుగైన వసతులు కల్పించండి


ఆర్టీసి డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్‌లలో ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి డిపో మేనేజర్ల ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్ నుంచి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 7 బస్టాండ్‌లలో ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి రోజు దాదాపు లక్ష 20వేల మంది ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని తగ్గ వసతులను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం తదితర మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. ఈసమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రసియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహానాడును విజయవంతం చేసిన నేతలకు కృతజ్ఞతలు



జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** టిడిపి జిల్లా మహానాడును విజయవంతం చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలకు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 22కన నిర్వహించిన కర్నూలు జిల్లా మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో ఉత్సాహంతో హాజరై విజయవంతం చేశారన్నారు. మహానాడు కార్యక్రమం విజయవంతంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా ప్రతినిధులకు తెదేపా తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కడపలో జరిగే రాష్ట్ర మహానాడుకు తెదేపా నాయకలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కర్నూలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగుల బదిలీలకు దరఖాస్తులు చేసుకోండి

**- జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి**

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో 5సం॥లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీలు చేపట్టినట్లు జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధిత మార్గదర్శకములను అందరి కార్యాలయ అధిపతులకు పంపడమైనదన్నారు. వారు సంబంధిత ఉద్యోగుల నుండి దరఖాస్తు ఫారములను పూర్తి చేసి ఈ నెల 27వ తేదీలోపు తమ కార్యాలయానికి పంపాలని తెలిపారు. 27వ తేదీ తర్వాత వచ్చిన అప్లికేషన్లను పరిగణలోకి తీసుకోబడవని తెలియజేశారు.ఫైల్ నెం

# బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన కలెక్టర్



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణకు కలెక్టర్ పుష్పగుచ్చం అందచేశారు.

## ఉత్సాహభరితంగా సాగుతున్న

# కళారాధన వేసవి శిక్షణ శిబిరాలు


తైక్వాండో శిక్షణ తీసుకుంటున్న చిన్నారులు

**నంద్యాలటౌన్,మేజర్ న్యూస్ :** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న 24 వ "కళా సాధన "లలిత కళలు, మార్షల్ ఆర్ట్స్ క్రీడల వేసవి ఉచిత శిక్షణా శిబిరం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు దాదాపు 400 మంది బాల బాలికలు, యువత 30 మంది శిక్షకుల ఆధ్వ ర్యంలో వివిధ అంశాలలో కెఎన్ఎమ్ పురపాలక పాఠశాల ఆవరణలో శిక్షణ పొందుతున్నారు. ఆహ్లాదపరిచే శాస్త్రీయ నృత్యాల శిక్షణ ఒకవైపు, ఉల్లాసంగా సాగుతున్న ఆధునిక నృత్య శిక్షణ మరొకవైపు, శాస్త్రీయ సంగీతంలో మెలకువలు నేర్చుకుంటు తమ గాన కళను మెరుగుపరుచుకుంటున్న బాలలు,తమ కుంచెలతో రంగు రంగుల బొమ్మలువేస్తున్నచిన్నారులు,వ్యర్థాలతో ఉపయుక్తమైన అలంకరణలు తయారు చేస్తూ తమ సృజనాత్మక శక్తి కి మెరుగులు పెడుతున్న బాలికలు, చీరలపై పెయింటింగ్ నేర్చుకుంటున్న మహిళలు, సంస్కృత శ్లోకాలు, తెలుగు పద్యాలు నేర్చుకుంటున్న విద్యార్థులు, చదరంగంలో మెలకువలు నేర్చుకునే క్రీడాకారులు, కరాటే, టైక్వాండో మార్షల్ క్రీడలలో ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకుంటున్న బాల బాలికలతో శిక్షణ శిబిరం కళ కళ లాడుతున్నదని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ,కార్యనిర్వాహక కార్యదర్శి మరియు క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ తెలిపారు. కళారాధన గత పాతిక సంవత్సరాలుగా ఒక కరోనా సమయంలో తప్పించి క్రమం తప్పకుండా ప్రతి ఏట ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో బాలలు సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా కు ఆకర్షితులై సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, ఈ శిక్షణా శిబిరాలు పిల్లలను ఆ దారి నుండి మళ్లించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించడా నికి, వెలికితీయడానికి ఈ శిబిరాలు తోడ్పడుతున్నాయని తల్లిదం డ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.నెల రోజుల శిక్షణ తర్వాత ముగింపు ఉత్సవంమున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తామని, శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని అందుకు అవసరమైన మేకప్, దుస్తులు, లైటింగ్, సెట్టిం గులు అన్ని కళారాధన ఏర్పాటు చేస్తుందని, శిక్షణ పొందిన వారి నుండి ఎటువంటి రుసుము తీసుకోకుండా శిక్షణ శిబిరాలు, ముగి ంపు ఉత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారం అందిస్తున్న దని,కళారాధన తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రేషన్ డీలర్స్ అసోసియేషన్ మంత్రికి కృతజ్ఞతలు


మంత్రిని సన్మానిస్తున్న యూసుప్, బ్రహ్మం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌కు నంద్యాల జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యూసుప్, నంద్యాల అధ్యక్షులు బ్రహ్మం, కార్యదర్శి ఖాదర్‌బాషలు విజయవాడలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల వ్యవస్థను తిరిగి కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్లకు అప్పగించడంతో ఆయనను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఎం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు టెలిమేడిసన్ ద్వారా ఆసుపత్రులలో ఉన్న ఎస్ఎన్‌సియు, డిఈఐసిఎస్‌లో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన జీతాలకు సంబంధించి పీడియాట్రిక్స్ హెచ్ఓడి, సిఎస్‌ఆర్ఎంఓ పరిశీలించి వారి సేవలను దృవీకరించిన తర్వాతనే డిఎంహెచ్ఓకు బిల్ ప్రాసెస్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగంలోని సేవలను మరింతగా మెరుగుపరుచుకోవాలని పీడియాట్రిక్ హెచ్ఓడికి తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌ఆర్ఎంఓ డా వెంకటేశ్వరవవు, పీడియాట్రిక్ హెచ్ఓడి డా విజయ్ ఆనంద్‌బాబు, పీడియాట్రిక్ వైద్యులు డా రవీంద్రనాథ్‌రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు